


STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

Sandesh Media House pvt Ltd


# దశాబ్దాల క్రితం మామూలు కుగ్రామం



## 25ఏళ్ల వ్యవధిలోనే ప్రపంచ పటంపై మెరిసిన వైభవం

## నిజాంపేట్ కు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన కొలను శ్రీనివాసరెడ్డి



రెండున్నర దశాబ్ధాల క్రితం వరకు కూడా హైదరాబాద్ నగర శివారులోని నిజాంపేట్ గ్రామం ఓ చిన్న కుగ్రామం మాత్రమే. అన్ని రంగాల్లో వెనకబడి ఉన్న ఆ గ్రామమే ఇపుడు అంతర్జాతీయ స్థాయిలో అందరి చర్చలకూ కేంద్ర బిందువుగా మారింది. కేవలం పాతికేళ్ల వ్యవధిలోనే నిజాంపేట్ తలరాత ఇంతగా మారిపోయిందంటే దాని వెనుక ఓ నాయకుడి విజన్ ఉంది. కఠోర పరిశ్రమ ఉంది. నిజాంపేట్ మెరిసిపోవాలన్న తపన అణువణువునా ఉంది. అందుకే అది సాధ్యమైంది. ఎంతో ముందు చూపుతో భావితరాల అవసరాలను ఊహించి.. వాటికి అనుగుణంగా ఓ గ్రామాన్ని పెద్ద పట్టణంగా మార్చేసిన ఇంద్రజాలికుడి పేరు కొలను శ్రీనివాస రెడ్డి. తాను పుట్టిన నిజాంపేట్ జిగేల్ మని మెరవాలని కంకణం కట్టుకున్న శ్రీనివాస రెడ్డి తన సతీమణి సర్పంచ్ కాగానే నిజాంపేట్ అభివృద్ధికి తానే ప్రణాళికలు అందించి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల సహకారం కూడగట్టి అధికారులను మంచి చేసుకుని తన బంగారు కలను నిజం చేసుకునే దిశగా నిజాంపేట్ ను అభివృద్ధి చేశారు. అప్పట్లో 200 కోట్ల రూపాయలంటే చాలా ఎక్కువ. ఇపుడు లక్షకోట్లకు పైనే. ఆ నిధులతోనే ఒక్క పైసా దారి మళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఎంతో పొదు పుగా నిజాంపేట్ ను ప్రగతి పథంలో పరుగులు పెట్టించారు శ్రీనివాసరెడ్డి. అందరూ చూస్తూ ఉండగానే నిజాంపేట్ గ్రామం నేడు గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే నెంబర్ వన్ నివాసయోగ్య స్థలంగా భూతల స్వర్గంగా అవతరించిందంటే దాని వెనుక శ్రీనివాసరెడ్డి కృషి ఎంతో ఉంది.



# ప్రజాసేవ వారసత్వంగా
# అబ్బిన అలవాటు

**నాన్నను చూసి తాను నేర్చుకున్నారు..తన పిల్లలకూ అదే నేర్పుతున్నారు**

**నిజాంపేట అభివృద్ధికోసం 20ఏళ్లుగా తపిస్తోన్న కొలను శ్రీనివాసరెడ్డి**

సమాజంనుంచి చాలా నేర్చుకోవచ్చు. ఇంట్లో సభ్యుల నుంచీ కూడా ప్రపంచాన్ని అర్థం చేసుకోవచ్చు. పెద్దలు ఏం మార్గంలో నడిస్తే..పిల్లలు అదే దారిని అలవాటు చేసుకుంటారు. విద్యాబుద్ధులు నేర్పించే తండ్రి పదిమందికీ మేలు చేసే నాయకుడైతే.. అతని పిల్లలు కూడా బాల్యం నుంచే ప్రజాసేవ వైపు మొగ్గు చూపుతారు. ప్రజల కష్టాలు అర్థం చేసుకుంటారు. తమవంతు సాయం చేయడానికి ఏ మాత్రం వెనుకాడరు. ఓ చిన్న గ్రామం అయిన నిజాంపేట్ ఈ రోజు తెలంగాణాలోనే విలాసవంతమైన సంపన్న కుటుంబాలు కొలువు తీరే కాలనీగా అభివృద్ధి చెంది అంతర్జాతీయ పటంపై చోటుసంపాదించిందంటే దాని వెనుక 20ఏళ్లకు పైగా కృషి ఉంది. తపన ఉంది. అహోరాత్రుల శ్రమ ఉంది. చొరవ ఉంది. అవన్నీ ప్రదర్శించిన నాయకుడు మాత్రం ఒక్కరే.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

ఆయనే కొలను శ్రీనివాసరెడ్డి. నిజాంపేట గ్రామంలో అర్ధశతాబ్ధి క్రితం తులసీ రెడ్డి-రాములమ్మ దంపతుల అయిదుగురు సంతానంలో శ్రీనివాసరెడ్డి ఒకరు.నిజాం పేట్ లో అయిదో తరగతి వరకు చదివారు. కూకట్ పల్లిలో హై స్కూల్ చదువు చదివారు.





చదువుకునే రోజుల్లో స్కూల్ లీడర్ గా వ్యవహరించారు. అప్పుడే నాయకత్వ లక్షణాలు అణువణువునా జీర్ణించుకుపోయాయి. పెద్దయ్యాక చుట్టూరా ఉన్న సమాజానికి సేవ చేసే రాజకీయ నాయకుడిగా ఎదగాలని అనుకునే వారు శ్రీనివాస రెడ్డి. స్కూల్లో చదివే రోజుల్లో తోటి విద్యార్థులకు ఏ సాయం అవసరమైనా చేసేవారు.



# ఎవరికి ఏ అవసరం వచ్చినా
# తులసీరెడ్డికి చెప్పుకునేవారు

## నాన్నను చూసి శ్రీనివాసరెడ్డి జీవితాన్ని చదవడం నేర్చుకున్నారు



STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

చదువుకునే రోజుల్లో ఇంటికి రోజూ చాలా మంది వచ్చేవారు. వచ్చిన వారంతా తన తండ్రి తులసీ రెడ్డిని కలిసి తమ తమ సమస్యలు చెప్పుకునేవారు. వారికి తోచిన సాయం చేయడమే కాకుండా తన వల్ల కాని పని ఉంటే అది ఎవరి వల్ల అవుతుందో కనుక్కుని వారికి సిఫారసు చేసి ఆ పని అయ్యేలా చేసేవారు తులసీ రెడ్డి. రోజూ పదుల సంఖ్యలో తన తండ్రిని కలిసేవారిని గమనించిన శ్రీనివాస రెడ్డి ఎందుకు నాయనా రోజూ ఇంతమందికోసం టైమ్ ఖర్చు చేస్తావు? అని అడిగాడో రోజున బాల శ్రీనివాసరెడ్డి. దానికి ఆయన నవ్వేసి. .. చూడు బేటా మనల్ని నమ్ముకుని వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి వారి కష్టాలు తెలుసుకుని మనం చేయగలిగిన సాయం చేయడం మంచి లక్షణం అని చెప్పారు. అంతే అది శ్రీనివాసరెడ్డి మనసులో బలంగా ముద్ర పడిపోయింది. తండ్రి బాటలో తాను కూడా నడవాలని అప్పుడే డిసైడ్ అయిపోయారు శ్రీనివాసరెడ్డి.


నాన్న అంత గొప్ప నాయకుడు కాలేకపోయినా ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుని మంచి మనిషిగా పేరు సంపాదించాలని నిర్ణయించుకున్నారు.






ఏ పదవీ లేకుండానే చుట్టూరా ఉన్న వారికి బోలెడు సహాయాలు చేయగలుగుతున్నప్పుడు.. అదే ఓ పదవి ఉంటే ఎక్కువ మందికి ఎక్కువ సాయం చేయచ్చు కదా అన్న ఆలోచన రావడమే ఆలస్యం రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాల్సిందే అనుకున్నారు. అలా 2001లో రాజకీయాల్లో అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ తరపున నిజాంపేట్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. 2006లో నిజాంపేట గ్రామ సర్పంచ్ గా శ్రీనివాసరెడ్డి సతీమణి కొలను తేజ శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు.

అది కూడా మామూలుగా కాదు. పోలైన ఓట్లలో 90 శాతం ఓట్లు తేజ శ్రీనివాసరెడ్డికే పడ్డాయంటే గ్రామంలో కొలను శ్రీనివాసరెడ్డి కుటుంబానికి ఎంత మంచి పేరుందో అర్థం చేసుకోవచ్చు. తేజ శ్రీనివాసరెడ్డి సర్పంచ్ అయినపుడు నిజాంపేట్ చాలా చిన్న గ్రామం. ఒకటే రోడ్డు ఉండేది. ఎలాంటి అభివృద్ధీ లేదు. ఆమె సర్పంచ్ కాగానే







# ఒక్కో మెట్టూ ఎక్కుతూ

# అనుకున్న లక్ష్యం చేధిస్తూ

## నిజాంపేట్‌ను ప్రగతి పథంలో పరుగులు తీయిస్తూ

నిజాంపేట్ అభివృద్ధిపై దృష్టి సారించారు. అద్భుతమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. అధికారులకు ఆదేశాలిచ్చేసి చేతులు దులుపుకోవడం కాదు.. దగ్గరుండి అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించారు.ఆయన సతీమణి సర్పంచ్ గా ఉన్నప్పుడు

రూపొందించిన డ్రైనేజీ వ్యవస్థే ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉందంటే ఆ పనుల నాణ్యత ఎంత బాగుందో అర్థం చేసుకోవచ్చు.నిజాంపేట్ గ్రామం నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి చెందే కొద్దీ కొత్త కొత్త కాలనీలు రావడం మొదలైంది. వాటికి అనుగుణంగా కొత్త రోడ్లు, ఇతరత్రా సదుపాయాలూ పెరుగుతూ వచ్చాయి.

Stv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది








## రాజన్న వంటి ముఖ్యమంత్రిని

# ఎక్కడా చూడలేదు

### ఆయన సహకారంతోనే నిజాంపేట్‌ను అభివృద్ధి చేసుకోగలిగాం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



అత్యంత ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ గృహకల్ప పథకాలకు నిజాంపేట్ లోనే శ్రీకారం చుట్టారు. ఆయన ఆశీస్సులకు తోడు నాటి మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల సహకారంతో నిజాంపేట్ కు అవసరమైన ప్రతీ పథకాన్ని అమలు చేసుకోగలిగామంటారు శ్రీనివాసరెడ్డి.సబితమ్మ అయితే తనను సొంత తమ్ముడిలా చూసుకునే వారని అభివృద్ధికి ఎంతగానో దోహదపడేవారని శ్రీనివాసరెడ్డి గుర్తు చేసుకుంటారు.



తేజ శ్రీనివాసరెడ్డి సర్పంచ్‌గా ఉన్న సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి దివంగత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. నిజాంపేట్ అభివృద్ధికోసం యువకుడైన శ్రీనివాస రెడ్డి పడే తపన చూసి ముగ్ధులయ్యారు వై.ఎస్.ఆర్. ఓ సందర్భంలో నిజాంపేట్ లో కార్యక్రమానికి ఆహ్వానిస్తే సంతోషంగా వచ్చిన వై.ఎస్.ఆర్. తన ప్రభుత్వం





SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



2009లో రెండో సారి ముఖ్యమంత్రి అయిన వై.ఎస్.ఆర్. కొద్ది నెలలకే అనూహ్యంగా మరణించడం తన జీవితంలోనే పెను విషాదం అంటారాయన. వై.ఎస్.ఆర్. ఉండి ఉంటే నిజాంపేట్ మరింతగా అభివృద్ధి చెందేదని ఆయన





అభిప్రాయ పడుతున్నారు. అదృష్ట వశాత్తూ ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా మంచి నాయకుడని ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎందాకైనా వెళ్లాలనుకునే మనస్తత్వం ఉన్న నాయకుడని శ్రీనివాసరెడ్డి కొనియాడారు. రేవంత్ రెడ్డి ఆశీస్సులతో నిజాంపేట్ ను పెరిగిన జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని శ్రీనివాసరెడ్డి అంటున్నారు. ప్రజలతో మమేకం అయ్యే నాయకుడు కాబట్టే 2014లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ తరపున పోటీ చేస్తే 27వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి శ్రీనివాసరెడ్డికి.












STV SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

# నాడు తండ్రి... నేడు తనయుడు

## ప్రజా సేవలో తండ్రి బాటలో శ్రీనివాసరెడ్డి అడుగులు

శ్రీనివాసరెడ్డి బాల్యంలో తన తండ్రి కోసం ప్రజలు ఎలా వచ్చేవారో..ఇపుడు శ్రీనివాస రెడ్డి సాయం కోసం నిత్యం ప్రజలు వస్తూనే ఉంటారు. తెల్లారిందంటే చాలు ఆయన ఇల్లు వచ్చీ పోయే ప్రజలతో కిట కిట లాడుతూ ఉంటుంది. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తారు. వారి కష్ట సుఖాలు అడిగి తెలుసుకుంటారు. తాను చేయగలిన పని అయితే క్షణాల్లో చేసేస్తారు. తన వల్ల కాని పని అయితే ఎవరి వల్ల అవుతుందో వారిని ఆశ్రయించి ఆ పని పూర్తయ్యేదాకా నిద్రపోరు. అందుకే శ్రీనివాసరెడ్డి అంటే నిజాంపేట్ ప్రజలు కూడా అంతే అభిమానం చూపుతారు. మనం ఎంత ప్రేమగా ప్రజలను చూస్తామో..ప్రజలు దానికి రెట్టింపు ప్రేమను





మనపై చూపుతారని శ్రీనివాసరెడ్డి అంటారు. తాను బాల్యంలో తన తండ్రి దగ్గర జీవిత పాఠాలు నేర్చుకున్నట్లే తన పిల్లలకు కూడా ప్రజాసేవ చేయాలని బాల్యం నుంచే అలవాటు చేస్తున్నారు శ్రీనివాసరెడ్డి. ఏ మంచి పని అయినా తరాల తరబడి కొనసాగాలంటారాయన.నిజాంపేట్ లో కోట్లకు పడగలెత్తే సంపన్నులు ఉంటారు. నిరుపేద కూలీ నాలీలూ ఉంటారు. ఈ రెండు వర్గాలతో పాటు మధ్యతరగతి ప్రజలూ హాయిగా ఉంటారు.

నిజాంపేట్ లో  నేరాలన్నవే ఉండవు కాబట్టి అంతా ప్రశాంతంగా జీవిస్తారు. బంజారాహిల్స్, జూబ్లీ హిల్స్ తర్వాత సంపన్నులు కొలువు తీరాలని కోరుకునేది నిజాంపేట్ లోనే. ఇక ప్రజలంతా  ఆధ్యాత్మిక బాటలో నడిచేందుకు అనువైన వాతావరణం కూడా ఉందిక్కడ. చిన్నప్పటి నుంచి   భక్తుడు అయిన శ్రీనివాసరెడ్డి  నిజాంపేట్ లో 11దేవాలయాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అదే విధంగా పురాతన రామాలయాన్ని ఎన్.ఆర.ఐ. ల సహకారంతో  అద్భుతంగా పునరుజ్జీవం చేశారు. ఇపుడా ఆలయం నిత్యం ధూప దీప నైవేద్యాలతో భక్తుల   పూజలతో కళ కళ లాడుతూ ఉంటుంది. అయోధ్యలో  బాలరాముణ్ని ప్రతిష్ఠించడానికి రెండేళ్ల క్రితమే ఇక్కడ రామాలయాన్ని ప్రారంభించారు శ్రీనివాసరెడ్డి. నిజాంపేట్ లోని ఆంజనేయ స్వామి దేవాలయానికి ప్రతీ  శని, మంగళ వారాల్లో వేలాదిగా భక్తులు తరలి వస్తూ ఉంటూరు. చాలా దేవాలయాలకు శ్రీనివాసరెడ్డే ధర్మకర్తగా ఉంటూ ఆ దేవాలయాల అభివృద్ధికి ఇతోధికంగా పాటు పడుతూ ఉంటూరు. అందరూ





ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

సంతోషంగా ఉండాలన్నది శ్రీనివాసరెడ్డి ఫిలాసఫీ. అందుకోసం తనకు చేతనైనంత సాయం అందించాలననది ఆయన లక్ష్యం. అందుకే  స్థానిక ప్రజలకు ఆయన ఆరాధ్య నాయకుడయ్యారు.









అనిల్ కుమార్ కుంట....

సందేశ్ మీడియా...

93933 44405

